**AIDS** info net www.aidsinfonet.org

# ఆయుర్వేదము

## AYURVEDIC MEDICIN

**Fact Sheet No. - 702**

**ఆయుర్వేదం అనగా?**

ఆయుర్-వేద అను రెండు పదముల నుండి వచ్చింది. ఆయుర్వేద అనగా జీవ శాస్త్రము. ఆయుర్వేదము భారత దేశంలో పుట్టిన వైద్య విధానం శరీరంను, ఆత్మను, పంచేంద్రియాలను, ఆరోగ్యంగా ఉంచుటకు వైద్య పద్ధతులను వివరిస్తుంది. ఈ పద్ధతిలో రోగ నిరోధక శక్తిని బలపరచుటకు అనేక విధానాలను రోగి యొక్క శరీర తీరును అనుసరించి బట్టి ఉపయోగిస్తారు. ఈ విధానంలో చైనా వైద్యంలో ఉపయోగించినట్లుగానే ప్రకృతి సిద్ధంగా లభించే చెట్లూ, మూలికలను ఉపయోగిస్తారు. ఆయుర్వేద పద్ధతిలో శరీరంకి, బుద్ధికి కలసంబంధాన్ని ఉపయోగించి వాటి యొక్క ఆరోగ్యం పటిష్టపరుచుతూ శరీరంకి ఎటువంటి రోగాలు సంక్రమించకుండా జాగ్రత్తలు తీసుకుంటారు. ఈ విధానంలో జబ్బులు రాకుండా ఉండటమే కాదు పూర్తి మానసిఖ శారీరక సంతుల్యాన్ని సంపూర్ణ ఆరోగ్యంగా పరిగణిస్తారు. నిజమైన ఆరోగ్యం అంటే రోగి యొక్క మానసిక శారీరక ప్రక్రియలు సంపూర్ణ శక్తితో పనిచేయుటను ఆరోగ్యం అంటారు.

**HIV రోగులు ఆయుర్వేద వైద్యం ఎందుకు ఉపయోగిస్తారు :** HIV రోగులు వారి యొక్క సంపూర్ణ శరీర, మానసిక ఆరోగ్యంను మరియు శక్తిని పెంపొందించుకునేందుకు ఆయుర్వేద వైద్యం తీసుకొనుటకు ఇష్టపడతారు. ఆయుర్వేదంలో HIV వ్యాధి అనగా, శరీరంలోని శక్తి క్షీణించుట, లేదా నశించుట అని భావిస్తారు.

ఆయుర్వేదంలో హెచ్.ఐ.వి వ్యాధి సంక్రమణను నిరోధించదు. చాలా మంది హెచ్.ఐ.వి రోగులు వారి యొక్క సంపూర్ణ శారీర శక్తి పెరిగినట్లుగా రోగ నిరోధక శక్తి శక్తివంతమైనట్లుగా మరియు వారి యొక్క శరీర శక్తి పెరుగుట వలన వేరే ఇతర అంటు వ్యాధులు రాకుండా మరియు శక్తివంతమైన యాంటీ రిట్రావెల్ మందులను తట్టుకోగల శక్తి ఇస్తుందని నమ్ముతారు.

**ఆయుర్వేదం ఎలా ఉపయోగిస్తారు :** శరీరంలో 3 రకాల 'దోషాలు' లేక శక్తులు ఉన్నాయని నమ్ముతారు.

1. 'వాతం', అనగా కదలికల శక్తి
2. పిత అనగా అరుగుదల లేక జీవ ప్రక్రియల వలన కలుగు శక్తి
3. 'కప', ద్రవము వలన కలుగు శక్తి.

ఆయుర్వేదంలో మొట్ట మొదట రోగులను వారి యొక్క 'దోషా'ల ప్రభావంను బట్టి 3 రకాలుగా విభజిస్తారు. ఆయుర్వేద వైద్యులు అనేక రకాల ప్రశ్నలు వేసి సూక్ష్మంగా గమనించి రోగి యొక్క నాడిని చూసి వారి నాలుకను గొంతును చూస్తారు.

తరువాత రోగి యొక్క శరీర పరిస్థితిని బట్టి వారికి తగినట్లుగా ఆహారంను, వ్యాయామమును మరియు ప్రార్థనా పద్ధతులను రోగికి అనుకూలంగా

నిర్ణయిస్తారు. ఆయుర్వేదంలో రోగి ప్రతిరోజు అనుసరించవలసిన పద్ధతులలో ఉదయం ప్రార్ధన మొదలుకొని ఆహారం, వ్యాయామం, చేయవలసిన యోగా మరియు అనేక ఇతర ప్రక్రియలను గురించి వివరిస్తారు.

ఆయుర్వేదంలో వైద్యులు సొంతంగా తయారు చేసిన మందులను ఉపయోగిస్తారు. చవన్‌ప్రాస్, రక్తవర్ధక వంటి సొంతంగా తయారు చేసిన మందులను రోగికి ఉపయోగిస్తారు. వీటి వలన రోగ నిరోధక శక్తి బలపడుతుంది. సూక్ష్మ త్రిఫల మాత్రల వలన అంటు వ్యాధులు రావు.

**ఆయుర్వేదం వలన ఎటువంటి ప్రమాదాలు ప్రభావాలు ఉంటాయి:**

చాలా మంది హెచ్.ఐ.వి. రోగులకు ప్రకృతి వైద్యంలో ఉపయోగించే మూలికలు, చెట్ల మందులు సరిపడవు, హెచ్.ఐ.వి వైద్యంలో ఉపయోగించే అలోపతి మందులకు ఆయుర్వేదం మందులు ఏమైనా అడ్డం కలిగిస్తాయో తెలియదు. ఆయుర్వేదం మందు వేసుకున్న కొన్ని గం॥ల ముందు కాని కొన్ని గం॥ల తరువాతకాని ఆలోపతి మందులు వేసుకోమని వైద్యులు చెప్తారు. 2008 లో 20% ఇంటర్ నెట్ ద్వారా కొనబడిన ఆయుర్వేద మందులలో లెడ్, ఆర్సెనిక్ లేక పాదరసం ఉన్నదని హెచ్చరించారు.

**ఆయుర్వేదం ఎంత వరకూ పనిచేస్తుంది :** ఆయుర్వేద వైద్యంకి సంబంధించి ఎక్కువ పరిశోధనలు లేవు. కాని ఆయుర్వేద వైద్యం రోగి యొక్క పూర్తి మానసిక, శారీరక సమతుల్యం తిరిగి పొందేందుకు పనిచేస్తుంది. హెచ్.ఐ.వి వ్యాధిని నయం చేయుటకు ప్రత్యేకించి వైద్యం లేదు.

(మరింత సమాచారం రొకు 700 పత్రం చూడండి)

మరింత సమచారం కొరకు ఆయుర్వేద వైద్యాలయం http://www.ayurveda.com/.